# అంతు దొరకని రహస్యం

రచన: ఎం. రాజేంద్ర.

రంగనాథం బజారు వెంబడి నడక సాగిస్తున్నాడు.

ఏవేవో ఆలోచనలు అతని తలకు భారాన్ని కలిగిస్తున్నవి. తన కెందుకింత కష్టం. ఎందుకు కష్టపడాలి ? తనూ ఎదురింటి నాయుడుగారివలె సుఖించరాదు. అతనికో అందాల మేడ కన్పించింది. రోజూ కన్పించేయేదే. కానీ అదేమో అతనికి కన్పించే ప్రతిదీ ఈ రోజు ఒక ప్రత్యేక స్థానాన్ని పొందుకుందతని మనో వీధిలో. ఆ మేడలో సంసారం - సుఖజీవన - సంసారం - ఆనందమయ సాగరం... అని విని పిస్తూవుంది. ఆ పాటలో అర్థయేమిటి ? సంసారం అంటే అర్థం తేలీనివాడల్లే వుంది ఆపాట వ్రాసిన కవి. అతను మొదట కష్టాలననుభవించి యుంటాడు. ఏ ప్రొడ్యూసరు ఆదరణ చేతనో పైకి వచ్చి ఇటువంటి పాటలు వ్రాసి డబ్బు గడించి సుఖజీవియయి వుంటాడు. అందుకే జీవితమంటే ఇంతేనా 'దుఃఖసాగర నిలయము' అన్న తన మిత్రుడు సహోపాధ్యాయుడు అయిన జయరాం గారి పాటలవంటి పాటలు అతని స్మృతి పథంలో మెదలక పోయింది. నాబోటి అభాగ్యులు అతనికి కారులో పోయేటప్పుడు రోడ్డుకి యిరువైపులనైనా కనిపించ లేదేమో, బహుశా అతడు కళ్ళు మూసుకొని పోతాడో అనుకున్నాడు. ఒక్క ప్రాథమిక పాఠశాల ఒక పిల్లవాడు కారులోనుంచిదిగి లెదర్ బ్యాగ్ తో పాఠశాలలో ప్రవేశించాడు కారు వెళ్ళిపోయింది. ఆ పిల్లవాడు నడిచిరాలేడు బడికి, నడిచిబడికి రాలేని వాడికి చదువెందుకూ; ఆ పిల్లడు ఒక సోప్ ప్యాక్టరి ప్రొప్రయిటర్ కుమారుడు. ఆ పాఠశాలకో అగ్ధపర్లాంములోనే అతని ఇల్లు. ఇంకా పోతున్నాడు. ఒక పెద్ద అంగడి. అంగడిలో కొనేవారు లేనేలేదు. ఆ అంగడి యజమాని తనకు బాగా తెలుసు ముందతడా అంగట్లో గుమాస్తా. యజమానిని మోసంచేసి డబ్బులు దాచిపెట్టి ఇంటి యజమానిని దివాలా తీయించాడు. తనకు బాగా జ్ఞాపకం. అతడు తనకు అప్పిచ్చి ఇంటిదగ్గర తీసుకొనేవాడు. పోనీ ఇప్పుడతడు చాలా డబ్బు సంపాదిస్తున్నాడు కదా: ఆడబ్బు నేంచేస్తాడు. పెట్టెలో దాస్తాడు. దాచడానికేనా డబ్బులు, అంటే డబ్బుకు విలువలేదా. ఆ శ్రేష్ఠి సంపాదించి, సంపాదించి డబ్బులు దండిగా దాచేస్తున్నాడు. ఎందుకూ ? వున్న డబ్బుతిని ఇక పదితరాల వారు బ్రతుకవచ్చు. ఇంకా ఎందుకు సంపాదించటం. ఏమో ఇందలి రహస్యమేదో. ఏమిటా రహస్యం ! యోచిస్తున్నాడు రంగనాథం. బిడ్డలు లేని శ్రేష్ఠికి అసలు ఆశ ఎందుకూ ? ఏమిటీ ఆశ ! అంతా రహస్యం !

ఇంకా పోతున్నాడు. ఓ ముసల్ది గోడక్రింద ఒక గంపలో అంగడి పెట్టింది. బోండాలు, ఆనపగుగ్గిళ్ళు బర్ఫీలు పెట్టుకొని వుంది. అప్పుడే ఒక బిచ్చగత్తె రెండు బోండాలు తీసుక పోతూంది. అటూ ఇటూ చూచాడు రంగనాథం. ఎవరూ కనిపించరు కాలణా గుగ్గిళ్ళు తీసుకొని జోబీలో తోశాడు. 'అవ్వానీకు బిడ్డలు లేరా' అన్నాడు. రోజూ తన్ను చూచే ఇతడు, రోజూ తనదగ్గర గుగ్గిళ్ళుకొనేయితడీరోజు కొత్తగా ఈ ప్రశ్న వేసినందకు అవ్వ ఆశ్చర్యపోయింది. "ఉన్నారు నాయనా ఆరుమంది. మావారుంటే నాకింత కష్టముండేది కాదు నాయనా. వారు పోయి ఐదేళ్ళయింది" అంది. ఆ అవ్వ ఆరుమందిని ఎట్లా పోషిస్తుంది. ఆరుమందిలో ఎవరూ సంపాదించలేదు. కుచేలుడి కధా లావుండే. అనుకొంటూ పోతున్నాడు. ఒకడు రంగు రంగుల బెలూన్లు, రంగూను బెలూన్సు, పట్నం బెలూన్లు, ఇండియా, అమెరికా బెలూన్లు కొనండి చాల సలీస్ అణాకు రెండు రంగూన్ బెలూన్సు పావలా ఒకటి అమెరికా బెలూను. కొనండి ఇవి కొనకపోతే ఇక మీజీవితమేవ్యృధా." అంటూ అరుస్తున్నాడు. రంగనాథం ధీక్షగావాటిని చూచాడు. ఏం వాటిని కొనకపోతేనా జీవితమేవ్యృధా అంటాడు. ఔను వాటిని కొని నాపిల్లలకు సంతోష పెట్టలేని

నాబ్రతకేమి బ్రతుకు. అదిగో ఆ అవ్వ నాలుగు కొంటోంది. ఇంకో పిల్లవాడు రెండు కొంటున్నాడు. తనందుకు కొనరాదు. కొను డబ్బుంటేకొను అంటున్నది అంతరాత్మ. కానీ డబ్బో! "అయితే ఈ వెర్రివూహ యెందుకూ" ప్రశ్నించింది అంతరాత్మ.

హృదయ భారముతో నడుస్తున్నాడు. ఇంకా బడి రాలేదు. ఒక చిన్న హోటల్, అప్పుడే తన సహోపాధ్యాయుడు రాజు సుష్టుగా భోంచేసి కిళ్ళీనములుతూవస్తున్నాడు. అతనికి ఏభై రూపాయలు జీతం. తనకు అరువది రూపాయలు జీతమొస్తుంది. తను, భార్యా, ఇద్దరి బిడ్డలను పోషించలేక పోతున్నాడే. అతడు ఏభై రూపాయలతో జీవితమెట్లు గడుపుతున్నాడు. ఎప్పుడూ దర్జాగా వుంటాడు. అతనికీ భార్యా బిడ్డలు లేరా? ఉన్నారు అమ్మగారింట్లో. మాసం కొంత డబ్బు పంపిస్తుంటాడక్కడికి అతడు. ఎట్లా పంపిస్తాడు. ఎట్లా బ్రతుకుతున్నాడు......? రహస్యం.

పాఠశాల సమీపించాడు. బెల్ మ్రోగింది. ఆలోచనలే నిండియున్న రంగనాథంగుండెలో ఉరుములురుమి పిడుగు పడ్డట్టయింది. పోతూనే ప్రధానోపాధ్యాయుల వారికి ఒక నమస్కార బాణము వదలి అటెండెన్సు తీసుకొని 'ఈ రోజేమైనా చెక్కు వచ్చిందాసార్' (రెస్పెక్టెడ్ సార్) అన్నాడు. "లేదు సార్ ఈ మాసం కూడా వచ్చే సూచనలు లేదంటున్నారు. ఆఫీసులో (జిల్లా బోర్డు బంగళాలో) విచారించాను అన్నాడు నిర్లక్ష్య భావంతో అరిభగవంతుడా అంటూ క్లాసులో పడ్డాడు. అటెండెన్సు తీసుకొన్నాడు. అది లెక్కల క్లాసు. రెండు లెక్కలిచ్చి వేయండ్రా అని కూర్చున్నాడు." ఇప్పటికీ జీతమొచ్చి రెండు మాసాలయింది. ఈ మాసం పధ్నాలుగో తేదీ పరుగుతున్నా ఇంకా జీతం రాలేదు. రేపు రామిగాడి (కుమారుడు) కి జీతం కట్టాలి. లేకపోతే అపరాధం (ఈ వుపాధ్యాయ వృత్తి చేస్తున్నందుకు కాబోలు. చెల్లించాలి తర్వాత. మహా జిల్లా బోర్డు పరిపాలన. తను ఇరవదేళ్ళుగా ఈ జిల్లా బోర్డులో పనిచేస్తున్నారు. చాల కాలంగా ఇంతే ఏడ్పు. హెడ్మాస్టర్ చిరునవ్వుతో "లేదుసార్. ఈ మాసం కూడా జీతం వచ్చే సూచనలు లేదు అన్నారు ఆఫీసులో విచారిస్తే' అన్నాడు. ఆ చిరునవ్వు అతని హృదయాన్ని కలచివైచింది. అతనికేం మొన్న ఎస్. ఎస్, ఎల్. సి. పరిక్షాపత్రాలు కరెక్షన్ చేసిందానికి మూడు వందలకు పైగా వచ్చింది. పైగా మొన్న రిజల్ట్సు వేసినప్పుడు విద్యార్థుల కాన్కలు (దాన్నే లంచం అంటారు గదూ) సుమారు ఐదువందలైనా చేరుంటుంది. "మీ రిచ్చిన లెక్క తప్పుసార్" అన్న విద్యార్థి మాటతో రంగనాథం ఈ లోకంలో పడ్డాడు.

ఇంటర్వెల్ బెల్ మ్రోగింది. స్కూలు ప్రక్కన చెట్టు నీడకు పోయి గుగ్గిళ్ళు తిన్నాడు. తిరిగి వచ్చి వరండాలో వున్న క్రొత్త కుండలోని చల్లని నీరుకడుపు నిండా త్రాగాడు, తృప్తిగా క్లాసులో కొచ్చాడు. హెడ్మాస్టర్ క్లాసులో గొర్రెల మందలోని పులిలాగా జొరబడి చావమోదుతున్నాడు. పిల్లల్ని, రంగనాథాన్ని చూచి ఎక్కడికెళ్ళారు సార్, ఈ పీరియడ్ ఈ సెకండ్ ఫారంకి తెలుగు చెప్పాలని తెలీదూ అన్నాడు. ఉన్న తెలుగు పండితుల్నొకర్నీ తీసివేసి లెక్కల మాష్టార్నే తెలుగుకు వేశారు. పైగా సాయంత్రం డ్రిల్లు క్లాసు కూడా రంగనాథమే చూసుకోవాలి. అసలే నడువలేక చస్తుంటే డ్రిల్లు మాష్టార్ని పోస్టుచేసి నన్ను వేశారేమిరా భగవంతుడా అనుకొనేవాడు. అనుకోవడం కంటే ఏం చేస్తాడు పాపం. "పోయి కూలబడి తెలుగు వ్యాకరణం చెప్పండీరోజు ప్రెసిడెంటుగారు ఇంకా ఎవరోవస్తారని ఇప్పుడే ప్లాన్ చెప్పిపోయాడు." అన్నాడు హెడ్మాస్టర్. ఇంతలో ఒక విద్యార్థి ఉండబట్టలేక ఫక్కున నవ్వేశాడు. ఆ హెడ్మాస్టర్ అతికోపంగా సింహంలాగా గర్జిస్తూ దున్నవలెవాడి నెత్తిన పడ్డాడు. వాడు పాపంకిక్కురుమనలేదు. రంగనాథం కంట్లో నీళ్ళు తిరిగింది ఏం చేస్తాడు. ఆ ఎండిన గుగ్గిళ్ళు నమిలితిని నీళ్ళుత్రాగి ఇంతసేపటి కొచ్చాడు. రెండు నిముషాలు లేటయింది. తినకపోతే ఉదయం త్రాగిన కాఫీ పాడుం లేని కాఫీ ఎంతసేపు జీవిస్తుంది కడుపులో తన కడుపేమి స్వర్గసీమకాబట్టా.

మధ్యాహ్నం గంటయింది. కాళ్ళీడ్చుకొంటూ ఈ ఎండలో ఇంటికి పోయి అంత గంజి త్రాగి భార్య సాధింపులకు తలొగ్గి హృదయ భారంతో తిరిగి వచ్చుట కంటె స్కూల్‌లోని చెట్లే తన స్వర్గసీమ అన్నట్లు అక్కడికి బయలుదేరాడు.

చెట్లనీడలో తన ఈ నీచదేహాన్ని కొంతసేపు వాల్చె దమనుకొన్నాడు. చిరిగినకోటు తీసి చెట్టుకు తగిలించాడు. సగంపైగా వాయుదేవుడు నకర్పితమైన పైపంచె తీసి క్రిందపరచి పడుకొన్నాడు. నిదురించె దమనకొన్నాడు. చేతగాక పోయింది మెదడు యోచనలో పడి అల్లాడుతున్నాడు. కొద్దిమంది దూరంలో (విద్యార్థులు) ఉదయం క్యారియర్లలో తెచ్చిన అన్నం తింటున్నారు. అతనికి విశ్రాంతి దొరక లేదు. మనస్సు పరిపరి విధాల పోతోంది. ఇంతలో బూట్లశబ్దం వినిపించింది.

"ఉయ్‌షుడ్ నాట్ అలవ్ సచ్ ఫెలోస్ లైక్ దిస్ టు అవర్ గార్డెన్. పరలా నెల అంతా చాలా న్యూసెన్స్ అయిపోతుంది" "అగడ్డం చూస్తే ఎవరో క్రేక్ గా వుంది" అన్నారు. తన్నే అంటున్నారని తెలుసుకొన్నాడు రంగనాథం. గభాలున లేచి వారికి నమస్కరించాడు. చొక్కా కుట్టడానికి కూడా వీలు లేనన్ని చిరుగులయి పోయివుంది. కోటు కొంతవరకు కప్పి పుచ్చివుండినది ముందు. ఇప్పుడూ...... నేనేనండీ ఈ పాఠశాలలో సెకిండరీ గ్రేడ్ అసిస్టెంటుని, అన్నాడు. ప్రక్కనున్న హెడ్‌మాస్టర్ అతని వంక కోపంగా చూస్తూ" ఎస్; ఎస్, ఎస్ సార్. అన్నాడు అందరూ ఫక్కున నవ్వారతన్ని చూచి వెటకారంగా.

"ఏమిటి వారు నవ్వుతున్నారు? ఎవరికో పిచ్చి. తన్నెందుకూ వారుపిచ్చిదంటూరు నావేషాన్ని పిచ్చో డన్నారు వీరు నిజంగా పిచ్చివారుగానున్నారే.

ఇందలి రహస్యమేమిటీ? వారికి కాళ్లో తిరిగేటప్పుడయినా కనుపించరూ నాబోటి అభాగ్యులు కనబడరూ? అయితే ఇందలి రహస్యం?


మీరు చాలరోజులు వెదకిన పుస్తక మిదియే!

## కొక్కోకము

స్త్రీ పురుష రహస్యములు 24 చిత్రపటములతో 130 పేజీలుగల పెద్ద పుస్తకము, ధర రు. 2-0-0. పోస్టు ఖర్చు రు. 0-8-0. ఇందులో స్త్రీ పురుష శృంగార రహస్యములు గలవు. ముందుగా డబ్బు రు. 2-8-0 మణియార్డర్ చేయవలెను. వి. పి. లేదు.

## చేతిపనుల వర్తక రహస్య బోధిని

50 రూపాయలనుంచి 500 రూపాయల వరకు నెలకు సంపాదించవచ్చును. ఇందు సబ్బు, దినుసులు, సెంట్లు, అత్తరు, హేరాయిల్స్, పిప్పరమెంటు, వార్నిస్, వర్ణములు, పన్నీరు, షర్బత్తు, ఊదువత్తులు, కర్పూరం, సిరా దినుసులు, గిల్టు యిచ్చేవిధము, ఫోటో ఎత్తువిధము, బాణసంచా, మందులు, సులభముగాతయారుచేయుపద్ధతులతో 100 పేజీలు గలపెద్ద పుస్తకము వెల రు 1-8-0 పోస్టు ఖర్చు 8 అణాలు.

## కుట్టుపని స్వబోధిని

కోట్లు, ట్రౌజర్లు, షర్టులు, జాకెట్లు కత్తిరించి కుట్టుకొత్తపద్ధతులు డ్రాయింగులతో గలవు. స్త్రీలు, పురుషులు, బాలికలు యీ గ్రంథము చూచి సులభముగా నభ్యసించతగినది. ప్రతి దర్జీవారికిని ముఖ్యముగా చేతిలో వుండవలసిన పుస్తకము, 82 పేజీలు, 40 కొలతలుగల పటములుగల పెద్ద పుస్తకము రు. 1-0-0. పోస్టుఖర్చులు రు 0-8-0

## వినోదం బుక్ డిపో,

32, కృష్ణప్పనాయక్ టాంకు, వీధి,
మదరాసు—1.